తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
06 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# ఇక సెలవు విఘ్నేశునికి వీడ్కోలు



**హాలియా సెప్టెంబర్ 5 జనంసాక్షి**
నియోజకవర్గ వ్యాప్తంగా వీధి వీధినా విఘ్నేశ్వరుని ,గల్లి గల్లిన గణనాథులనిప్రతిష్టించుకుని. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు నిర్వహించుకోని ప్రజలంతా సుఖ సంతోషాలు. సౌభాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు , చేసే ప్రతి పనిలో మంచి జరగాలని, విద్యా, వ్యాపారం, ఉద్యోగం, కలిసి రావాలని. విఘ్నేశ్వరునీ వేడుకున్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడికి నేడు శుక్రవారం అంగరంగ వైభవంగా పిల్లా పాపలతో కుటుంబ సమేతంగా గల్లీలో వీధుల్లో ప్రజలంతా ఒకటై వీడ్కోలుపలికారు హాలియా ఆర్యవైశ్య సంఘం కిరాణం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డు పాట 6125%శీ% రూపాయలకు. చిట్టిపూలు బాలాజీ కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు సాయి మందిరంలో 20 వేల రూపాయలకు పోలిశెట్టి యాదయ్యకు కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు ఎటుచూసినా ,ఎక్కడ విన్నా గణేష మహారాజ్ కి జై గణపతి పప్పా మోరియా నామస్మరణలతో మారుమోగయి. మహిళలు కోలాటాలతో, చప్పట్లతో. బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా ఊరేగింపు చేశారు. డీజే పాటలు.. బ్యాండ్ చప్పుళ్లు.. తీన్మార్ స్టెప్పుల నడుమ గణనాధుని నిమజ్జన శోభాయాత్రలు ఘనంగా నిర్వహించారు. గణనాథుని గంగమ్మ చెంతకు చేర్చారు.అందరూఆనందంతో ఉత్సాహం తో శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి హాలియా కిరాణం అసోసియేషన్ చిట్టిపోలు శ్రీనివాసులు గౌరవ అధ్యక్షులు చిట్యాలు వెంకటేశ్వర్లు వీరమళ్ళ కృష్ణయ్యఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు చీదళ్ళ లింగయ్య వీరమల్ల కృష్ణయ్య సాయిబాబా గుడి చైర్మన్ తెలపోలు శేఖర్ కొందూరు వెంకటేశ్వర్లు ఊర వేణు కొందూరు గణేషు సక్రు నాయక్ శివకుమార్ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన మతాన్ని ప్రేమించాలి..! ఇతర మతాలను గౌరవించాలి..!!

### భిన్నత్వంలో ఏకత్వమని నిరూపించిన ముస్లిం యువకుడు సాజిద్ హుస్సేన్




**దేవరకొండ,సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలో ఓ ముస్లిం యువకుడు గణేష్ నిమజ్జనం సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరికీ లాల్చీలు స్పాన్సర్ చేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు.
పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ సాజిద్ హుస్సేన్ ను శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కృష్ణమాచారి, అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి దశరథం, కోశాధికారి రత్న రావు, ఉత్సవ కమిటీ వారిని ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలలో ఏదో విధంగా కమిటీ సభ్యులకు సహాయపడి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. పట్టణంలో ముస్లిం యువకుడు చేసిన సహకారానికి ప్రశంసలు అందుకుంటున్నాడు.ఈ సందర్భంగా మహమ్మద్ సాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని, మన దేశంలో ఎన్నో మతాల ప్రజలు ఉన్నారని, అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఒకరి ఆచార, సంప్రదాయాలను మరోకరు గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్, యశ్వంత్,ఋషి,సిద్దు, జహంగీర్, సతీష్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కష్టాలు తీరేదెప్పుడో?

- ఆందోళన బాట పట్టిన రైతులు
- రోజుకోచోట వెల్లువెత్తుతున్న నిరసనలు
- సరిపడా నిల్వలు ఉన్నాయంటున్న అధికారులు



**అడవిదేవులపల్లి, సెప్టెంబరు 5 (జనంసాక్షి):**
జిల్లాలో యూరియా కోసం నిరసనలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట యూరియా ఇవ్వాలంటూ రైతులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. మండల కేంద్రంలోని నాగార్జున జిల్లా కోపరేటివ్ మార్కెట్ సొసైటీ (ఎన్ డి సి ఎం స్) ఎదుట యూరియా కోసం రైతులు శుక్రవారం బారులు తీరారు. యూరియా కోసం రైతులు ఉదయం 6 గంటల నుంచి క్యూ లైన్ లో నిలబడి ఎరువుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పొలంలో పంటకు సస్యరక్షణ చేస్తూ శ్రమించాల్సిన రైతన్న యూరియా కోసం కష్టపడుతున్నారు. పొలం పనుల్లో తీరిక లేకుండా గడపాల్సిన రైతులు క్యూ లైన్ లో నిలబడి బేజారు అవుతున్నారు. అదేవిధంగా గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని, ప్రస్తుతం ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని

మిగతా 2లో



# అయ్యో..ఇన్ని కష్టాలా..!!

**మునగాల, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
యూరియా కోసం రైతులు రాత్రి వేళల్లో కూడా కనిపెట్టుకొని ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. గతంలో ఎన్నడు లేని విధంగా యూరియా కోసం రైతులు ఇంత రాత్రివేళలో కూడా తమ తమ చెప్పులను వరుసలో ఉంచి ఎదురుచూస్తున్న విధానం పలువురికి బాధను కలిగించింది. రాత్రుల్లో కనీసం నిద్ర లేకుండా వరుసలోని తమ చెప్పులను ఎవరు తీసేస్తారు అని బిక్కుబిక్కుమంటూ అక్కడే కూర్చొని యూరియా కోసం ఎన్నో ఇక్కట్లు పడుతూ ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది.

**వివరాల్లోకెళ్తే..**
సూర్యాపేట జిల్లా మునగాల మండలం తాడువాయి గ్రామ సొసైటీ కార్యాలయం ముందు రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. వెళ్లి పడుకొని ఉదయమే రావచ్చు కదా అని రైతులను అడిగితే... యూరియా కోసం వరుసలో ఉంచిన చెప్పులను ఎవరైనా తీసేస్తారేమోననే భయంతో వారు తమ ఇండ్లకు కూడా వెళ్లకుండా రాత్రంతా సొసైటీ కార్యాలయం ముందు ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం ఇకనైనా వారికి సకాలంలో యూరియాను అందించి రైతుల కష్టాలను తీరుస్తారేమోనని ఆశాభావంతో రైతులు ఎదురుచూస్తున్నారు.



## వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న జనిగల ముత్యాలు

**మునుగోడు సెప్టెంబర్ 05(జనంసాక్షి):**
మునుగోడు మండల పరిధి చొల్లేడు గ్రామంలో ఒకటవ వార్డు లో వినాయకుని మండపం వద్ద లడ్డు వేలం పాటలో జనిగల ముత్యాలు రేణుక 27116 రూపాయలకు పాట పాడి నవరాత్రులు స్వామివారి దీవెనలతో,పూజా కార్యక్రమాలతో విరజిల్లిన మహా ప్రసాదమైన లడ్డును కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ముత్యాలు దంపతులు సిద్ధి వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలను చల్లగా చూడాలని,పాడి పంటలతో విరజిల్లాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గాధగోని ప్రసాద్,మాదాసు సతీష్, కదిరి అశోక్, అనిల్, మహేష్ సతీష్,నరేష్,శ్రీశైలం, హరీష్.శివ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్‌లో వ్యభిచార గృహంపై దాడి

**-విటులపై కేసు నమోదు, రిమాండ్ - సీఐ చరమందరాజు**

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
పట్టణంలోని చైతన్య కాలనీ నందు తెల్లవారుజామున సుమారు 4.30 గంటల సమయంలో ఒక ఇంటిలో వ్యభిచార గృహము నడుపుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు తన సిబ్బందితో కలిసి ఆ ఇంటి పై దాడి నిర్వహించగా, అక్కడ ఇంటిలో ముగ్గురు మహిళలు, ముగ్గురు విటులు వ్యభిచారం చేస్తుండగా పట్టుబడి చేసి వారి నుండి రెండు ఆటోలు, మూడు సెల్ ఫోన్లు, మూడు కండోమ్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని విటులపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు.

**పేకాటరాయుళ్ల అరెస్ట్**

హుజూర్ నగర్ పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు పక్కన గల ఒక ఇంటి వరండాలో రాత్రి అందాజా 10.00 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ప్రభుత్వం నిషేధించబడిన అందర్-బహార్ అను పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, వారి సిబ్బంది ఆ ఇంటిపై దాడి నిర్వహించి పేకాట ఆడుతున్నటువంటి ఐదుగురు వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 22 వేల రూపాయల నగదు, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యూరియా కష్టాలు తీరేదెప్పుడో?

రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని గంటలు లైన్ లో నిలబడిన కూడా సరిపడిన యూరియా లేదని, చాలా మందికి అసలు యూరియా బస్తాలే దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఎకరాలు ఉన్న కూడా ఒక్క బస్తాలకు మించి ఎక్కువ యూరియా దొరకడం లేదని ఆరోపించారు. కావున ప్రభుత్వం వీటిపై స్పందించి యూరియా సమస్య తీర్చాలని రైతులు కోరారు.

వానాకాలం సీజన్‌లో వరిసాగుకు సరిపడా నిల్వలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అధికారులు చెబుతున్న ప్రకారం జిల్లాలో సాగుకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంటే రైతులు నిరసనలబాట ఎందుకు పడుతున్నారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. వ్యవసాయశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో యాసంగి సీజన్‌లో యూరియా కొరత తలెత్తలేదు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేటు మార్కెట్‌లోనూ యూరియా నిల్వలు సరిపడా అందుబాటులో ఉండటంతో ఎక్కడ కూడా రైతులు నిరసనలు తెలిపిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే వానాకాలం సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ సాగు ప్రణాళిక రూపొందించినప్పటికీ యూరియా కొరతతో ఆందోళనలు సాగుతుండటం గమనార్హం.

**- సకాలంలో సరఫరా కాకపోవడంతోనే...**

జిల్లాలోని వానాకాలం సాగుకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ సకాలంలో అందకపోవడంతోనే రైతులు ఆందోళనబాట పడుతున్నట్లు తెలుస్తోంది. స్టాకు వచ్చినప్పుడల్లా ఒకటి, రెండు బస్తాల చొప్పున అందిస్తుండటంతో ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. క్యూ లైన్లలో నిలబడే ఓపికలేక తమకు బదులు చెప్పులను ఉంచుతున్నారు. అలా తమ వంతు వచ్చే వరకు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఓపిక నశించి రోడ్లపైకి చేరి ఆందోళనలకు దిగుతున్నారు. వానాకాలం సాగుకు అవసరమైన యూరియా మొత్తం ఒక్కసారే సరఫరా చేస్తే పలుమార్లు సెంటర్లకు వెళ్లి గంటల తరబడి నిరీక్షించే అవసరం వచ్చేది కాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. యూరియా విడుతల వారీగా సరఫరా అవుతుండటంతో తమ సాగుకు సరిపడా ఇస్తారో...లేదోనన్న సందేహంతో కొందరు రైతులు అవసరం ఉన్న దానికంటే అధికంగా ఒకేసారి తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో కొరత ఏర్పడుతున్నట్లు భావిస్తున్నారు. వానాకాలం సాగు పూర్తయ్యే సరికి యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచుతామని, రైతులు ఓపికతో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించిన విజయమ్మ





**మునగాల, సెప్టెంబర్ 5(జనంసాక్షి):**
మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఆరుగురు అనాథ వృద్ధులకు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ ఆశ్రయం కల్పించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకెళ్తే.., సూర్యాపేట పట్టణ పరిధిలోని కుడకుడ రోడ్డులో గల అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో గత కొంతకాలంగా కొందరు అనాథ వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు. కాగ ఇటీవల జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి సదరు ట్రస్టును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ట్రస్టులో సౌకర్యాల కొరతతో పలువురు వృద్ధులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వారు గుర్తించారు. దీంతో సదరు ట్రస్టును మూసివేసి అందులో ఉన్న అనాథ వృద్ధులను పలు ప్రాంతాలలో ఉన్న ఆశ్రమాలకు తరలించాలని ఐసిడియస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో ఆశ్రమం పొందుతున్న వృద్ధులు లక్ష్మినరసమ్మ(75), లక్ష్మి (70) కొండా మరియమ్మ (70), లక్ష్మి(65) గన్నా లక్ష్మి (67)లను ఐసిడియస్ అధికారులు శుక్రవారం ముకుందాపుపురం శివారులో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమానికి తరలించారు. ఇదిలా ఉండగా కోదాడ మండలం కందిబండ రాములమ్మ (70) అనే వృద్ధురాలి కుమార్తె మృతిచెందడంతో అనాథ కావడంతో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఆశ్రమమానికి తరలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరుగురు వృద్ధుల ఆలనాపాలన బాధ్యతలను ఆశ్రమం వ్యవస్థాపకురాలు విజయమ్మ తీసుకుంది. ప్రస్తుతం నడవలేని స్థితిలో కేవలం మంచానికే పరిమితమైన ఆరుగురు వృద్ధులు ఆశ్రమంలో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు.

# స్టెమ్‌స్పార్క్‌రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో గురుపూజోత్సవం



**ఖమ్మం, (జనంసాక్షి):**
స్థానిక శ్రీనగర్ రెజోనెన్స్ స్కూల్ లో ప్రముఖ తత్వవేత్త, భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘనంగా టీచర్స్ డేని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్థంగా నిర్వర్తించాలనీ మరియు ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్దలతో మెలగాలని ఆయన ఈ సంధర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి దేశాభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడానికి మా అనుభవజ్ఞులైన ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా స్కూల్ యాజమాన్యం చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తూ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ డైరెక్టర్ శీమతి కొండా కృష్ణవేణి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వ వేత్తగా పేరుపొంది భారత ప్రధమ పౌరుడిగా సేవలందించిన గొ? శ్రీ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడంటూ, జ్ఞాన సమాజ నిర్మాతలైనా ఉపాధ్యాయులందరికి అభినందలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ యాజమాన్యం మరియు విద్యార్థులు టీచర్స్‌డే సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎంతో గౌరవంతో సన్మానించి ఉపాధ్యాయ వృత్తి పట్ల అభిమానాన్ని చాటి ఉపాధ్యాయ బృందాన్ని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గణేశుడు నిమజ్జనం

హుజూర్ నగర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):
పట్టణంలోని తిలక్నగర్ 14వ వార్డులో గణపతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిలక్ నగర్ లో వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు. అనంతరం 14వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ కి, ఇందిరాల వెంకటేష్ కి కమిటీ తరఫున సన్మానం చేశారు. ఈ సందర్భంగా యోహాన్ మాట్లాడుతూ గణపతి యూత్ కమిటీ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు క్రమం తప్పకుండా 22 సంవత్సరాల నుంచి ఘనంగా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు, ఇతర సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళలు, పెద్దలు, యువకులు అందరూ కులాలకు మతాలకు అతీతంగా అందరికీ నిదర్శనంగా కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ముందు రోజుల్లో కూడా అందరికీ ఆదర్శంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని గణపతి యూత్ కమిటీ వారిని అభినందించారు. అనంతరం గణపతి ఉత్సవాల్లో ఆటల పోటీల్లో గెలిచిన చిన్నారులకు కోల్లపూడి యోహాన్, ఇందిరాల వెంకటేష్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా మెమొంటో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ గణపతి యూత్ కమిటీ వారు, మహిళలు యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**ఉపాధ్యాయులు సామాజిక నిర్మాతలు: డా. మునీర్ అహ్మద్ షరీఫ్**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**

గురువులను పూజించడం అంటే సమాజాన్ని గౌరవించడమేనని ఉపాధ్యాయులు సామాజిక నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణ ఒకఉపాధ్యాయు డనే కాకుండా దేశానికి రాష్ట్రపతి గా ఉపాధ్యాయు లకు మార్గదర్శకుడుగా నిలిచాడని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్, నాగార్జున విద్యాసంస్థల అధినేత అనుముల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు, మిత్రుల సహకారంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ ని స్థాపించి తెలంగాణలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. అనుముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లి తండ్రి తర్వాత గురువే మార్గదర్శకుడని ప్రతి వ్యక్తి ఉన్నత చదువులు చదివి గొప్ప పదవులు పొందినప్పుడు ముందుగా సంతోషించేది ఉపాధ్యాయుడే నని ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డా. మునీర్ అహ్మద్ షరీఫ్ గొప్ప సామాజికవేత్తని కొనియాడారు. తదనంతరం వందమంది ఉపాధ్యాయులను శాలువా కప్పి మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్, ట్రాస్మా ఫేస్ వన్ టౌన్ ప్రెసిడెంటు శ్రీపతి శ్రీనివాస్, రాష్ట్ర కబడ్డీ డిస్పిన్ చైర్మన్ రత్నం, చింతా మధు వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ ఎండి అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరాజు యాదగిరి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి పయనమైన గణనాథుడు

**చిలుకూరు, సెప్టెంబర్ 05(జనంసాక్షి):**మండలంలోని నారాయణపురం గ్రామంలో యువ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితికి మండపంలో కొలువై నవరాత్రులు ఊరూవాడ భక్తుల నుంచి విశేష పూజలందుకున్న గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో లంబోదరుని ప్రతిమలను చేర్చి డీజే పాటలు, మేళ తాళాలతో యువతీ,యువకులు జైబోలో గణేష్ మహారాజ్ కీ జై నినాదాలతో సందడిగా పార్వతి సుతుడిని సాగనంపారు.ఈ కార్యక్రమంలో యువ యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నిమజ్జనాల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేశారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది ..

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**మర్రిగూడ, సెప్టెంబర్ 5( జనంసాక్షి)**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అతిథిగా హాజరై అవార్డులను అందించారు. మర్రిగూడ మండలం నుండి అవార్డులను డి. మంజుల స్కూల్ అసిస్టెంట్ ఎంపీ యుపిఎస్ వట్టిపల్లి, బాడిగఅంజయ్య, టి.రత్నకుమారి,ఎస్ జి టి ఎంపీ యుపిఎస్ రా%శీ%రెడ్డి పల్లి, పోతుగంటి స్వప్న ఎంపీపీఎస్ ఇందుర్తి, కె .స్వరాజ్యం, పిఎస్ హెచ్ఎం ఎంపీపీఎస్ శివన్నగూడ,వై. మంజులత ఎంపీపీఎస్ దామర భీమనపల్లి, సబిత, పిజిటి టిజి ఎంఎస్ మర్రిగూడ గార్లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా శాసన మండలి సభ్యులు నెల్లికంటిసత్యం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీతల ను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవార్డు మీ పట్ల మరింత బాధ్యతను పెంచిందని విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి పయనింపచేయాలని పాఠశాలలో నాణ్యత విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, ఎస్సీ ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు ఉడావత్ లచ్చి రామ్ నాయక్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి గిరి యాదయ్య, మండల అధ్యక్షులు ఎన్ .శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నగర్ గణేశుడు నిమజ్జన కార్యక్రమం

○ రికార్డు స్థాయిలో లడ్డు వేలం 1,80,000

○ గణేష్ నగర్ లడ్డూని వేలంలో దక్కించుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**



పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మూడవ వార్డ్ గణేష్ నగర్ లో వినాయకుడు నిమజ్జనం కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు. హుజూర్ నగర్ నియోజకవర్గం మొత్తంలో ఎక్కువ ధర కు లడ్డును కైవసం చేసుకున్న హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో, మహిళా మణుల కోలాట నృత్య ప్రదర్శనలతో 36కేజీల లడ్డును తల మీద ఎత్తుకొని తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు వార్షికోత్సవాలుగా గణేష్ నగర్ లో ఘనంగా గణేశుని ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతోటి ఉత్సవాలు నిర్వహించామని, ప్రతిరోజు సాయంత్రం వేళలో చిన్నపిల్లలకు డాన్స్ బేబీ డాన్స్, ఆటల, పాటల పోటీలు, మహిళలకు కోలాట, భరతనాట్య ప్రదర్శనలు, నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించామని, మహాఅన్నదాన కార్యక్రమాల్లో మూడు వేలకు మందికి పైగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, నిమజ్జన కార్యక్రమంలో మహిళా మణులు అందరూ ఒకే కలర్ రకం రంగు చీరల తో కోలాట ప్రదర్శన ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంకలమద్ది అశోక్ రెడ్డి, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, ఏజిపి సురేష్ నాయక్, సక్రనాయక్, నంద్యాల వెంకట్ రెడ్డి, గంజి శివ, సులువ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు బచ్చలకూరి బాబు, వెంకటనారాయణ, కొండా నాయక్, అనంత రాములు, పాలెపు నాగరాజు, నకీరకంటి అంజయ్య, చంద్రరావు, వెంకట్ రెడ్డీ, నాగేంద్రబాబు, కాలనీవాసులు, పెద్ద ఎత్తున మహిళలు, పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్స్ కు ఘన సన్మానం

✧ ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేనివి

✧ప్రైవేట్ టీచర్ల సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తా

✧టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు యాదవ్



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ (టిపిటిఏ) రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్లకు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన ప్రైవేట్ టీచర్ల సేవలు వెలకట్టలేనివి అన్నారు. సమాజానికి వెలుగునిచ్చే గురువులను గుర్తించి సత్కరించుకోవడం మన బాధ్యత" అని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు టీపిటీఏ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులతో చర్చించి ప్రైవేట్ ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు, ఆర్థిక సహాయం అందేలా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యా రంగంలో సుదీర్ఘకాలం సేవలందించిన పలువురు సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమను గుర్తించి గౌరవించినందుకు టీపీటీఏ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈక కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్లందరిలో స్ఫూర్తి నింపిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ప్రేరణ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, ఈసీ మెంబర్ పింగళి నర్సిరెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కృష్ణకుమారి, నాగేంద్రబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కవిత, విజయ్ కుమార్, పిల్లి ఆనంద్, కమిటీ సభ్యులు సునీత, వెంకటేశ్వర్లు, సింగం నాగమణి, రాకేష్ , శ్రీనివాస్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ వారోత్సవాలు ఉత్తమ జర్నలిస్టులకు సన్మానం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**

వాసవి క్లబ్ ఫౌండర్ కేసి గుప్తా జయంతి పురస్కరించుకొని నిర్వహిస్తున్న వాసవి క్లబ్ వారోత్సవాలలో భాగంగా వాసవి క్లబ్ రీజియన్ 2 కపుల్స్ క్లబ్, డైమండ్ క్లబ్, వనితకు వందనం, వాసవాంబ యూత్ మిర్యాలగూడ, జస్టిస్ అడ్వకేట్ క్లబ్ మిర్యాలగూడ ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన పలువురు ఉత్తమ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.ఈ నెల 6 శనివారం జర్నలిస్ట్ డే సందర్భంగా జర్నలిస్ట్ వృత్తిలో ఉత్తమ సేవలందిస్తున్న జర్నలిస్టులు రంగా శ్రీనివాస్, ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, బొంగారాల మట్టయ్య, మంగ సైదులు, తదితరులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీలు మిట్టపల్లి విజయభాస్కర రావు, విద్యాసాగర్,డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు,వనిత యూత్ వాసమాంబ ప్రెసిడెంట్ సామ హర్షిణి వనిత, వందనం ప్రెసిడెంట్ మందాళపు బాలమణీ, వికేఎస్పి ప్రెసిడెంట్ గట్టు రమేష్, బాహుబలి క్లబ్ ట్రెజరర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



**ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం**

హుజూర్ నగర్, (జనంసాక్షి)

## యస్‌బిఐటీ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**టీచర్ ఓ నడిచే గ్రంథాలయం : యస్ బి ఐ టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**



**ఖమ్మం , సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** ఖమ్మం యస్ బీ ఐ టీ కళాశాల లో గురుపూజోత్సవం సందర్బంగాతనను మర్యాదపూర్వకం గా కలిసిన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి యస్ బీ ఐ టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్య కు ఉన్న పంచె గుణం ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందని, పంచే గుణమే లేకుంటే ఈ ప్రపంచం శూన్యం అని ప్రతీ టీచర్ ఒక జ్ఞాన సంపద అని సమాజ నిర్మాణం లో టీచర్లదే ముఖ్య భూమిక అని తెలిపారు. తల్లి తండ్రి దైవం తో సమాన స్థాయిలో గురువులని నిలిపి గురుపూజోత్సవం జరుపుకోవడం మన భారత దేశ సాంప్రదాయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాజి. ధాత్రి తెలిపారు. టీచర్ ఏ విద్యార్థులకు రోల్ మోడల్ అని, టీచర్ నడవడిక విద్యార్థులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డాఎజి.రాజ్ కుమార్ మాట్లాడుతూ రాతి యుగం నుండి ఆధునిక యుగం వరకు మారడం లో అధ్యాపక వృతి ద్వారానే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ఎన్నో ఉద్యోగాల లో మార్పులు చేయగలిగింది కానీ అధ్యాపక వృత్తిని మార్చలేదని అభిప్రాయపడ్డారు. కరోనా సమయంలో ప్రపంచం స్థంభించినప్పటికీ, ఎందరో అధ్యాపకులు ఆన్లైన్ ద్వారా తమ బాధ్యతలు నెరవేర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు కృష్ణ ను ఆత్మీయంగా కలిసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, డాఎఎ. వి. వి. శివ ప్రసాద్, డాఎ రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ దమ్మపేట మండల అధ్యక్షులుగా దొడ్డ రమేష్



**దమ్మపేట సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** దమ్మపేట మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుగా దొడ్డ రమేష్ ను నియమిస్తూ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు నియామక పత్రాన్ని అందజేశారు.పార్టీ బలో పేతానికి ఎంతగానో కృషి చేసి కార్యకర్తలను సమన్వయ పరిచి మండల వ్యాప్తంగా మంచి పేరు సంపాదించుకున్న తెలంగాణ ఉద్యమకారుడు దొడ్డ రమేష్ ను అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు.ఈ క్రమంలో దొడ్డ రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవిని అప్పగించి నందుకు అశ్వరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మేచ్చానాగేశ్వరరావుకు,జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పందిళ్ళపల్లి శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వద్ద లడ్డు ను15 వేలకు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల జనార్ధన్

**చింతకాని , సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి పాత బొడ్రాయి సెంటర్ లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వద్ద ఏర్పాటు చేసిన వినాయడు విగ్రహం వద్ద స్వామి వారి చేతిలో ఉన్న 12 కేజీల లడ్డును కమిటీ వారు ఏర్పాటు చేసిన వేలం పాటలో పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల జనార్ధన్ 15,000 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ ఉండ్రాలయ్య అండదండలు దండిగా ఉండాలన్నా, తొండమెత్తి దీవించాలన్నా బొజ్జ గణపతికి 11 రోజుల పాటు పూజలు చేసిన , లంబోదరుడి చేతుల్లోని లడ్డూను దక్కించుకోవడం పార్వతీ సుతుడితో పాటు పూజలందుకున్న గణేశుని లడ్డూ దక్కించుకోవడం ద్వారా ఆ సంవత్సరం మొత్తం మంచి ఫలితాలు పొందుతారని ప్రజలు నమ్ముతారు. ప్రత్యేకంగా గణేష్ విగ్రహంలో ఉండే లడ్డూను వేలం వేసినప్పుడు, అది దక్కించుకున్న వారికి గణేశుడు శుభాలను ప్రసాదిస్తాడని, ఆ కోరికలు తీరుస్తాడని భావిస్తారు అని అయన అన్నారు . కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గ్రామంలోని మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రూ.2.20లక్షలు పలికిన వేదాంత భజన మందిరం లడ్డూ

**లడ్డూను దక్కించుకున్న కక్కిరేణి విజయ్, భరత్**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డూను శుక్రవారం గణేష్ నిమజ్జన శోభాయాత్రలో భాగంగా భానుపురి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాట నిర్వహించారు.స్థానిక బొడ్రాయి బజార్ కు చెందిన కక్కిరేణి విజయ్, భరత్ రెండు లక్షల ఇరవై వేల రూపాయలకు స్వామి వారి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి చేతుల మీదుగా స్వామి వారి లడ్డూను వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. స్వామి వారి లడ్డూ వేలం పాటలో లడ్డూ ధర గత సంవత్సరం కంటే ఈ సారి లక్ష రూపాయలు పెరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తొమ్మిది రోజుల పాటు గణేష్ నవరాత్రి ఉత్సవాలను చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించటం అభినందనీయమని 43వ వార్డు మాజీ కౌన్సిలర్లు నామ అరుణ ప్రవీణ్, బత్తుల ఝాన్సీ రమేష్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్వీ హాస్పిటల్ సమీపంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాతలు పడిశాల లోహిత్ కుమార్, పడిశాల ధర్మతేజ, పడిశాల పరమేష్, ప్రమీల, మీసాల సందీప్ సంధ్య, యాపాల వెంకటరెడ్డి, మీర్ అక్బర్, కొమ్మరాజు పరమేష్, రఫీ, మహ్మద్, లోకేష్ రెడ్డి,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**పెనుబల్లి, సెప్టెంబర్ 5(జనం సాక్షి)**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పెనుబల్లి మండలంబి జెపి పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అందరికీ ఉపయోగపడే విధంగా జీఎస్టీ ని 28 శాతం ఉన్న పన్నును 18 శాతానికి,18 శాతం ఉన్న పనులను ఐదు శాతానికి తగ్గించి దేశ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా చేసినందుకు పెనుబల్లి మండలంవి ఎం బంజర్ సెంటర్లో మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పడగల మధుసూదన్, మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, మండల కార్యదర్శి కోటా సుధాకర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కిరణ్, నాగు బండ వెంకటేశ్వరరావు, నాయుడు గోవర్ధన్, రమేష్, పాలెపు సతీష్, ఆచంటి వినయ్,మదన్ మోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుడి లడ్డు పాట 1 లక్ష, 1116

**కనగల్, సెప్టెంబర్ 5(జనంసాక్షి)**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పొనుగోడు గ్రామంలో1 వ, వార్డు ముత్యాలమ్మ కాలనీలోని వినాయక విగ్రహం వద్ద తొమ్మిది రాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న లడ్డు పాటను శుక్రవారం కాలనీవాసులు పాటను నిర్వహించగా కట్ట రవి హెచ్ పాటదారినిగా పాడి ఒక లక్ష 1116 రూపాయలకు పాటను పాడి లడ్డును దక్కించుకున్నారు. ప్రతి శుభ కార్యములు వినాయకుని కొలవడం సాంప్రదాయం కాబట్టి లడ్డు పాట కార్యక్రమ విషయంలో పోటాపోటీ నెలకొన్న కార్యక్రమంలో రవిని లడ్డులు దక్కించుకోవడం భగవంతుని దయనని భక్తులు విశ్వాసంతో ఉన్నారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో పూజించిన వినాయకులను క్రమ పద్ధతిలో మధ్య సాంస్కృతి విన్యాసాలతో ఆటలు, పాటలతో భగవంతుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు యా కాలపు కిరణ్, వనం శ్రవణ్ కుమార్, జోగు శ్రీను, చాడ రాములు, తలారి సత్తయ్య, తలారి రామచంద్రం, మెరుగు బిక్షపతి, మెరుగు సింహాద్రి, మెరుగు సాయిరాం, కట్ట హరి, మెరుగు యాదయ్య, మెరుగు రవి, ఏ కాలపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 7న ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం మూసివేత...



**కనగల్, సెప్టెంబర్ 5, (జనంసాక్షి)**
ఈనెల 7న (ఆదివారం రోజున) సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయంలో మూసివేస్తున్నట్లు ఇట్టి విషయాన్ని భక్తులు గమనించాలని ఆలయ కార్యనిర్వాహన అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. తిరిగి సోమవారం ఉదయమున సంప్రోక్షణ అనంతరం ఆలయాన్ని తెరిచి భక్తులకు యధావిధిగా పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం






**మధిర, సెప్టెంబర్ 05 జనంసాక్షి:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో శు క్రవారం ఉపాధ్యాయ సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మధిర మండల సీనియర్ ఉపాధ్యాయులు ఎండి సలీం, చెడే రాణి ఎన్ శిరీష, వెంకట్రావమ్మ సాయికృష్ణ మాచార్యులు, పి రాజ్యలక్ష్మి ,యం.కృష్ణారావు, ఎల్.అప్పారావు, వేముల వెంకటేశ్వర్లు, గోవింద్, శరత్తు పలువురు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ సంఘ బాద్యులు షేక్ నాగూర్ వలి, ఈ వీరయ్య, షేక్ ఇబ్రహీం, బి చెన్నయ్య పాల్గొని సన్మాన గ్రహీతలనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ రావు, సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాలయ గణనాథుడి నిమజ్జ వేడుకలు





**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మర్కోడు గ్రామంలో శ్రీ రామాలయ గణనాథుని తొమ్మిది రోజు ల నవరాత్రులు ముగించుకొన్న సందర్భం గా అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం లడ్డు పాట నిర్వహించగా (22016) రూపాయ లకు కోనేటి వీరభద్ర చారి కుటుంబం, కైవసం చేసుకోవడం జరిగిందని కలుషం వేలంపాట నిర్వహించగా (17016) రూపాయలకు బింగి రవి కుటుంబం, కైవసం చేసుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు కొంపెల్లి సాంబయ్య టెంటు డెకరేషన్ ఇవ్వగా రామాలయ గణనాధుని కమిటీ సభ్యులకు డ్రెస్సులు రణం మల్లి కార్జున్, ఇప్పించారని అన్నదాన కార్య క్రమానికి (10000)రూపాయలు పొదిల రాము, ఇచ్చారని అన్నదాన కార్యక్రమానికి కూరగాయలు ఇల్లెందు ఎస్కెవై గౌస్ సేటు ఆధ్వర్యంలో చోటు,పంపిణీ చేశారని కమిటీ సభ్యులు తెలిపారు గణనాథని నిమజ్జ కార్యక్రమానికి అన్నదాన కార్యక్రమానికి గ్రామ పెద్దలు వ్యాపారవేత్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, వ్యాపారవేత్తలు,ప్రజలు పాల్గొన్నారు.



## 46 వ డివిజన్ లో మహా అన్న ప్రసాద వితరణ

## అన్నం పరః బ్రహ్మ స్వరూపం:బాణాల

**ఖమ్మం , సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం లో 46 వ డివిజన్ నందు నెలకొల్పిన శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ వారి వినాయక మండపం వద్ద సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతుల చేతుల మీదుగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మి గణేష్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అత్యంత సంప్రదాయబద్ధంగా, కఠోర నిష్టతో ప్రతి రోజు ఒక ప్రత్యేక పూజ కార్యక్రమం చేసి అందులో ఈ ప్రాంత ప్రజలను మమేకం చేయడం ఇక్కడ ప్రత్యేకత అని, ఇక్కడున్న ప్రతి కుటుంబం తమ స్వంత ఇంట్లో పూజ చేసుకున్నట్లుగానే భావించి మండపం వద్ద పూజా కార్యక్రమం లో పాల్గొనడం పరిపాటిగా నడుస్తుందని, ఇక ఈ రోజు నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణ ఈ డివిజన్ లోనే అతి పెద్దదిగా భావించాలని, ఇందుకు కమిటీ సభ్యులు పడుతున్న కష్టానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చుంచు వెంకన్న బైరోజు సంతోష్ మారుతి ఉదయ్ కుక్కల పవన్ మాచర్ల రాజేష్ సతీష్ నాగ వంశీ, అంజద్, యాకుబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



## 46 డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం , సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
ఈ ఏడాది శ్రీ గణేశ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొని, అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాల ద్వారా ఐకమత్యం పెంపొందుతుందని ప్రజలందరూ ఒకే కుటుంబం వలె ఒకచోట చేరి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషిదాయకమని వారు తెలిపారు. ఎవరి శక్తి కొలది వారు హితోదికంగా ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి నాయకులు తొగరు భాస్కర్, ఏమ్మె రామకృష్ణ, సెల్వం జ్ఞానేశ్వర్, తుల్మా శ్రీనివాస్ బొల్లక శ్రీనివాస్, భైరోజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మధిర, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
మధిర నియోజకవర్గ కేంద్రమైన మధిర మండలం లో ఇటీవల అధిక వర్షాలు,వరదల కారణంగా రైతులకు జరిగిన పంట నష్టాన్ని పరిశీలించేందుకు వంగవీడు,కృష్ణాపురం గ్రామాల పరిదిలో శు క్రవారం టి.డి.పి నాయకుల బృందం పర్యటించింది.ఈ సందర్భంగా వంగవీడు రెవెన్యూ లో కౌలు రైతు బాణావత్.బంగి(పట్టాదారు చావా.విజయ) తనకు చెందిన 10 ఎకరాల పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని నాయకులకు వివరించాడు.టి.డి.పి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డా,వాసిరెడ్డి.రామనాధం,రాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని,పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేసేలా సంబందిత అధికారులు,ఉద్యోగులను ఆదేశించాలని అలాగే యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షుడు మార్నీడి.పుల్లారావు,పట్టణ అధ్యక్షుడు మల్లాది.హనుమంతరావు,రైతు నాయకులు వాసిరెడ్డి.ప్రకాశరావు,ఉపేంద్ర మాట్లాడుతూ 1 ఎకరం వున్న రైతుకు,5 ఎకరాలు వున్న రైతుకు 1 యూరియా బస్తా ఇస్తున్నారని దీని వల్ల ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు,రెండవ పంటకైనా యూరియా కొరత లేకుండా చూడాలన్నారు.టి.డి.పి నాయకుల బృందంలో తెలుగుయువత నాయకుడు యలమంచిలి. శివ,పట్టణ ఉపాధ్యక్షుడు మేడా.వెంకటేశ్వరావు,ఐ.టి.డి.పి నాయకుడు అనుమ్మోలు.సతీష్ వున్నారు.కృష్ణాపురం గ్రామానికి చెందిన మండల నాయకుడు దేవభక్తుని.వెంకట్,కర్నాటి.జయప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతు నాయకులు కర్నాటి.వీరభద్రరావు,నల్లమల.రాము,తాతిన.రాంబాబు,కర్నాటి.శ్రీనివా సరావు,చెరుకూరి.వెంకట్రావు,సూరోజు.రాజు తదితరులు పాల్గొన్నారు.

# మైలారంలో ఘనంగా గురుపూజోత్సవం

**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
మైలారం పాఠశాలలో, అనంతోగు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఐక్యతతో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో జి కుమార్ రాజా కొమరం లాలయ్య టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాం బాబు మాట్లాడుతూ భారతదేశం లోని మహానుభావుడు,గొప్పతత్వవేత, విద్యావేత్త రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని స్మరించుకుంటూ వేడుకను జరుపుకోవడం అందరికీ గర్వకారణం ఉపాధ్యాయులు సమాజ నిర్మాణములో కీలకపాత్ర వహిస్తూ విద్యార్థులలో జ్ఞానం, నైతిక విలువలు,బాధ్యతా భావం, సేవాదృక్పథం నింపుతారని తెలిపారు ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యాంశాల బోధకుడు మాత్రమే కాక,భవిష్యత్ తరాలను తీర్చి దిద్దే శిల్పిఅని అన్నారు ఉపాధ్యాయులసేవలను స్మరించు కోవడం వారికి గౌరవం అర్పించడం సమాజంలో విద్యవిలువను వ్యాప్తి చేయడం మనందరి కర్తవ్యమని తెలిపారు మంచి విద్యార్థి దేశానికి భవిష్యత్ నాయకుడు,మంచి ఉపాధ్యాయుడు దేశానికి భవిష్యత్ నాయకుడిని తయారు చేసే శిల్పి అన్న నినాదాన్ని ప్రతి ఉపాధ్యాయుడు హృదయపూర్వకంగా ఆచరించాలని అన్నారు.కొమరం లాలయ్య,కుంజ. రామయ్య, జోగ.రాంబాబు, కల్తి లక్ష్మీనారాయణ,బి,రవి,బి శ్రీను,ఎ స్వరూప,నీ లావతి,జి.కుమార్ రాజా,బి రమేష్,నెహ్రూ, చిన్న,సర్వేష్,జి రామయ్య టి.సమ్మక్క,ఈ.వెంకటరమణ కు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి మెమోంటో లు అందచేశారని తెలిపారు.



# యూరియా విషయంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** యూరియా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యెక్క అసమర్థత స్పష్టంగా కనిపిస్తుందన్నారు.నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో యూరియా కొరత లేదని, రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందించామన్నారు.వాళ్ల పార్టీ మంత్రులే యూరియా లేదంటుంటే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సరిపడా ఉందని అంటున్నారని అన్నారు.2014కు ముందు నీళ్ల కోసం కొట్టుకున్నోళ్లు నేడు యూరియా కోసం కొట్టుకునే పరిస్థితి నెలకొందన్నారు.కేసీఆర్ ను, కేటీఆర్ ను తిట్టుడు తప్ప వేరే పనేలేదని తెలిపారు.పోలీసులు రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు.మాజీ సీఎం కేసీఆర్ హయాంలో ఎంత ప్రశాంతంగా ఉన్నామో ప్రజలందరికీ తెలుసునని అన్నారు.హాస్టళ్లల్లో భోజనం సరిగా లేదని పిల్లలే ధర్నా చేసే పరిస్థితి వచ్చిందని,మెస్ చార్జీలు సరిగా రావడం లేదన్నారు.

వెల్ఫేర్ ఆఫీసర్లు వాళ్ళ జీతంతోనే హాస్టల్ నడుపుతున్నారని,విద్యాశాఖ దగ్గర పెట్టుకుని పిల్లల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు.ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి దేశవ్యాప్తంగా పెరుగాంచించిందని,కరోనా సమయంలో ఎనలేని సేవలందించిందన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రభుత్వ వైద్యమంటే భయపడే పరిస్థితిని తెచ్చారని అన్నారు.వందల టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయని, నల్లగొండ గడ్డపైన ఉన్న ఎస్ఎల్ బీసీ ఉదయసముద్రం ఎండిపోతుందన్నారు.కృష్ణా నీళ్లు సముద్రం పాలయితుంటే, నల్లగొండ రైతులకు నీళ్లు లేకుండా పోతున్నాయని, ఇది నల్లగొండ మంత్రుల పనితీరని విమర్శించారు.



# గుమ్మడవల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం కుల మతాలకు అతీతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటం, యువతీ యువకుల నృత్యాల నడుమ శోభాయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. గుమ్మడవల్లి గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథులు శుక్రవారం భక్తులు నిమజ్జనం చేశారు. ముందుగా పూజలు నిర్వహించి వాహనాల్లో వినాయకులను ఊరేగింపుగా తరలించారు. గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు కోలాట ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనల నడుమ భక్తిశ్రద్ధలతో నిమజ్జనంలో పాల్గొన్నారు. గణేష్ శోభాయాత్ర నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణనాథుడికి ఘనమైన వీడ్కోలు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి శ్రీచక్ర వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు మహా గణపతికి భక్తులు విశేష పూజలు చేశారు. శుక్రవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మహిళలు మహా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలం పాటలు నిర్వహించారు. మహా గణనాథుడి పెద్ద లడ్డూను గౌరు గోపాల్, చిన్న లడ్డూను చెట్లపల్లి శ్రీనివాస్, కలశం శంభును ఆకె శ్రీనివాస్, నోట్ల దండను బూరుగు హరిప్రసాద్ లు దక్కించు కున్నారు. అనంతరం శుక్రవారం భక్తులు నిమజ్జనం చేశారు. గణేష్ శోభాయాత్ర నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఊరె జనార్దన్, ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, కోశాధికారి ముచ్చర్ల కరుణాకర్, యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు బూరుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కామిశెట్టి హరీష్, కోశాధికారి సముద్రాల మహేష్, కామిశెట్టి శ్రీనివాస్, నీలా లక్ష్మయ్య, బూరుగు కుమార్, తేరటిపల్లి విఠల్, పంపాటి శ్రీధర్, బచ్చు వెంకటేశ్వర్లు, రాచమల్ల నరసింహా, వీరమల్ల వెంకటయ్య, నీలా విజయ్, భక్తులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక లడ్డూను రూ.72116కు దక్కించుకున్న గొట్టిముక్కల మహేష్ బాబు

## మార్గదర్శి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జన యాత్ర

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తా వద్ద మార్గదర్శి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల 25వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గత తొమ్మిది రోజులుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నిర్వహించిన స్వామి వారి లడ్డు వేలం పాటలో తెనాలికి చెందిన గొట్టిముక్కల మహేష్ బాబు యూకే నుండి ఆన్ లైన్ ద్వారా లడ్డూ వేలం పాటలో పాల్గొని రూ.72116కు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలకు, మార్గదర్శి యూత్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గత 25 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విఘ్నాలను తొలగించే గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.అనంతరం గణేశుని నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కారింగుల వేణు, నేరెళ్ల నరేష్, కొండా రాజేష్, గుణగంటి మధు, పోలగాని ఉపేందర్, గోపగాని గిరి, పొదిల హరి, నేరెళ్ల మిథున్ సాయి, జానయ్య, రామినేని శ్రీను, దోరేపల్లి సైదులు, మద్దెల ఫణి, సలిగంటి నాగయ్య, భూక్య రాజు, చెరుకు రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పండుగల వల్ల భక్తి భావం పెంపొందుతుంది



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు నిర్విఘ్నంగా పూజలు అందుకున్న వినాయకుని నిమజ్జనం వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.విద్యానగర్ లోని మధు ట్రావెల్స్ సమీపంలో మధు ట్రావెల్స్ ఓనర్స్ కమ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా మధు ట్రావెల్స్ చల్లా మధు శాంతిప్రియ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగల వల్ల భక్తి భావం ప్రజల్లో పెంపొందుతుందని అన్నారు. ఆదిదేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి మంచి జరగాలని ఆకాంక్షించారు.అంతకుముందు నిర్వహించిన స్వామి వారి లడ్డు వేలం పాటలో ధరావత్ శివ రూ.21116కు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు.

## గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు..!



పి.ఏ.పల్లి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ యందు ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద మండల బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మాధ సుధాకర్ గౌడ్,నాయకులు వంగాల కృష్ణారెడ్డి రమావత్ దామోదర్,పేర్ల రవి,చిలుముల అనిల్, మద్దిమడుగు నరేష్,పంది మణిపాల్,గణేష్ కమిటీ సభ్యులు పోతేం నరేందర్, పోతేం శంకర్,మద్దిమడుగు నాగరాజు,ధర్మాపురం అన్వేష్,పేర్ల మనోహర్,శివ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి, పి.ఏ.పల్లి

# ఈద్ -ఎ -మిలాద్ ఉన్ నబీ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, పండ్ల పంపిణి

**భువనగిరి,సెప్టెంబర్ 5(జనం సాక్షి):** ప్రపంచ మానవాళికి మార్గ దర్శకులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లలాహు అలైహివ సల్లం జన్మదిన సందర్బంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రపంచం మానవాళికి మార్గ దర్శకులుప్రేమ,శాంతి సౌహార్దం,మానవతా విలువలను,బోధించిన ప్రవక్త మహమ్మద్ గారి అడుగు జాడల్లో యువత నడవాలని అన్నారు.అలాగే ఈ పవిత్ర దినం మన జీవితాల్లో శాంతి, ఐక్యత,సంతోషాలు నింపాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు,ఆబెద్ అలీ,అమర్ భాయ్ ఎండీ



షానూర్,సయ్యద్ ఆమెర్ ఎండీ బబ్లు,ఎండీ వసీమ్ ఆదిల్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి



**దమ్మపేట సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తమ సిబ్బందితో దాడి నిర్వహించారు.ఆ క్రమంలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వారీ దగ్గర నుండి 2610 రూపాయల నగదు, మూడు మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకున్నారు. మరొక ఏడుగురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాపర్తి నగర్‌లో ఘనంగా కుంకుమ పూజలు



**ఖమ్మం(జనం సాక్షి) :** రాపర్తి నగర్ 2 గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఇరవై సంవత్సరముల నుండి గణనాథునికి విశేషపూజలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి కుంకుమ పూజలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పూజల్లో పాల్గొన్నారు.ఈ కుంకుమ పూజలకు ఆర్థికంగా సహకరించిన కుంచెపు రాంబాబు విద్య దంపతులకు ఉత్సవ కమిటీ ధన్యవాదాల సత్కరించిందీ.ఈ కుంకుమ పూజలను నగర మేయర్ శ్రీ"పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ ఘనంగా ప్రారంభించారు..వచ్చిన మహిళా భక్తులకు పూజ సామాగ్రి గిఫ్టులు కుంచెపు రాంబాబు దంపతుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శెట్టి రంగారావు, బండారుపల్లి గంగాధర్ రావు, చిలకా కోటయ్య, నాంపల్లి శంకరయ్య, కొక్కుల మాధవరావు, ఏటుకూరి కోటేశ్వరరావు, తాళ్లూరి సోమయ్య, నూతక్కి నాగార్జున, మద్ది వెంకటరెడ్డి, పెడేటి రమేష్, బానోతు భావ్ సింగ్, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకట నారాయణ, నాగరాజు, మల్లేపల్లి సింహరెడ్డి,కోట రంగయ్య,మందడపు శ్రీనివాసరావు,సబిత,తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ టీచర్లు లెక్చరర్ల సన్మాన సభను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** టిపిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో నేడు జరిగే జిల్లా స్థాయి ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్ల గౌరవ సన్మాన సభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జె.నరసింహారావు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక జీవి వివేకవాణి పాఠశాలలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 20 నుంచి 40 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవ సన్మానం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను స్మరించుకోవడం,వారిని సత్కరించడం మన బాధ్యత అని అన్నారు.ఉపాధ్యాయులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ జిల్లా నాయకులు ఎస్.నరసయ్య, సంతోష్, విజయలక్ష్మి, వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో భువనపాలెంలో స్థానిక సమస్యలపై సర్వే



**పెనుబల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** భువనపాలెం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సర్వే అనేక సమస్యలు వెలుగు చూసాయియని సిపి ఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ తెలిపారు, ఈ సందర్భంగా జరిగిన సభలో విఠల్ రావు మాట్లాడుతూ వీధిలైట్లు వెలగక మూడు నెలలు అవుతుందని, కనీసం బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా కనపడటం లేదని, ప్రజలు విషరాలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు, అక్కడ మురికి నీటితో వీధులు ఉన్నాయని గ్రామంలో ఉపాధి హామీ పనులు చేయించుకొని,200 మందికి గత నాలుగు నెలల నుండి పెండింగ్ కూలి ఇవ్వకుండా నిలుపుదల చేశారుఅన్నారు, ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ ఉన్న కూలీలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేయా లని, లేనిపక్షంలో సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ. చిరంజీవి, చిమట. విశ్వనాథం, ఈడ. వెంకటేశ్వరావు, సంపసాల .వెంకటరామయ్య, కృష్ణ శెట్టి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలం నుండి ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



**టేకులపల్లి, ఆగస్టు 5(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో టేకులపల్లి మండలం నుండి ఐదుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుడుకున్నారు. ఎంపికైన వారిలో టేకులపల్లి మండలం,గొల్యా తండ పంచాయతి,టేకులపల్లీ మండల కేంద్రంలో ఉన్న ఎంపిపిఎస్ వాగొడ్డుతండ పాఠశాల ఉపాధ్యాయులు బాణోత్ లక్ష్మ , కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి.అమర్ సింగ్, జిహెచ్ఎస్ టేకులపల్లి ఉపాధ్యాయుడు మోహన్ రావు, ఎంపీపీ ఎస్ రోల్లపాడు ఉపాధ్యాయుడు మంగిలాల్, ఎంపీపీ ఎస్ తుమ్మలచిలక ఉపాధ్యాయులు పూల్ సింగ్ లకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో శు క్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. వాగోడ్డు తండా పాఠశాలలో పనిచేస్తున్న బానోతు లక్ష్మ ఉపాధ్యాయుడు పుట్టుకతో రెండు కాళ్ళు లేకపోయినా అధైర్య పడకుండా పట్టుదలతో, ఆత్మ విశ్వాసంతో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో క్యాంపస్ ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, అదే యూనివర్సిటీలో బీఈడీ,ఎంఈడి మరొక రెండు పీజీ లు,ఎమ్మెస్సీ జువాలజీ ఎంఏ తెలుగు ఉన్నత విద్య చదివి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగంలో అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రస్తుతం తెలంగాణ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు. టేకులపల్లి కాంప్లెక్స్ సెక్రటరీ గా 7 సంవత్సరాల నుండి కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. తన విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ విద్య చదివి, తను ప్రభుత్వ ఉద్యోగ చేస్తూ తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకోవడం పట్ల మండలంలోని పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది







**చౌటుప్పల్ సెప్టెంబర్ 5 (జనం సాక్షి)** సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. మండల పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్ గురుపూజోత్సవం సరళ మైసమ్మ దేవాలయం వద్ద శుక్రవారం ఘనంగా చేశారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. విలువలతో కూడిన విద్యనందించడంతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలతో మందుకు సాగాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లల భవిష్యత్తు ఎంతో ముఖ్యమని, వారిలో ఆ నమ్మకాన్ని కలిగించేలా ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ ముందుకు సాగేలా కృషి చేయాలని తెలిపారు. సమాజంలోని డాక్టర్లని లాయర్లని అధికారులని అందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులు మాత్రమే అని అన్నారు.అలాగే ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆదేశంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ డైరెక్టర్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల చైర్మన్ కే వి బి కృష్ణారావు,పంతంగి మాజీ సర్పంచ్ సత్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.